

సీజర్ చావెజ్

రచన: వాడ్స్వర్త్
బొమ్మలు: మార్క్ ష్రోడర్
అనువాదం: పూర్వ యాగ్నిక్ కుష్వాహ

అరిజోనా

1933

సచావెజ్కు ఆరు సంవత్సరాల వయసు లోనే బడి కి బయలుదేరినాడు.

బడి కి వెళ్ళు దారి అంతా మట్టి దారి. అతని కి చెప్పులు వేసుకొనే అలవాటు లేని కారణంగా కాళ్ళు నొప్పిగా ఉన్నాయి. భయం తో అక్క రీటా చేయి పట్టుకొని నడుస్తున్నాడు

సెసారియో ఉపాధ్యాయురాలు అతని పేరును 'సీజర్'గా కుదించెను.

అయినప్పటికీ, సఅనే పేరు మెక్సికన్ పేరు లా అనిపించదు.

ఉపాధ్యాయురాలు పిల్లలకు కేవలం ఆంగ్లంలోనే మాట్లాడమని సూచించాడు.

సీజర్‘ ఇంట్లో అందరూ హిస్పానిక్ (స్పానిష్) మాట్లాడేవారు.

సీజర్ కొన్నిసార్లు ఇంగ్లీషు మాట్లాడలేక పోయేవాడు.

అప్పుడు ఉపాధ్యాయురాలు అతని వేళ్ల పై స్కేలుతో కొట్టేది.

సీజర్ తాతయ్య, నానమ్మలు మెక్సికోలో జన్మించారు.

సీజర్ తాత ఒక కఠినమైన వ్యవసాయ యజమాని దగ్గర కూలీగా పనిచేశాడు.

వ్యవసాయ క్షేత్రం యజమాని తన పనివారిని కొరడాలతో కొట్టేవాడు.

దీంతో విసుగు చెందిన సీజర్ తాత చివరికి అరిజోనాకు పారిపోయాడు.

వారు తమ కుటుంబాలను తమతో పాటు తీసుకువచ్చారు.

సీజర్ తండ్రి అయిన లిబ్రాడో, అతని తల్లి జువానాని అరిజోనాలో కలిశాడు.

జువానా కూడా మెక్సికోలో జన్మించింది.



సీజర్ యూమాలో జన్మించాడు.

రిచర్డ్ మరియు లానీ అతని తమ్ముళ్లు.

ఇక అందరికన్నా చిన్నదైన విక్కీ అప్పటికీ పసిపాప.

వారు మందపాటి మట్టి ఇటుకలతో కట్టిన ఇంట్లో నివసించేవారు.

అతని ఇల్లు వేసవిలో చల్లగా, శీతాకాలంలో వెచ్చగా ఉండేది.

సీజర్ రాత్రంతా తన తండ్రి టిన్ డబ్బాలు, చెక్క ముక్కలతో బొమ్మ కార్లు తయారు చేయడాన్ని చూస్తూ గడిపేవాడు.

సీజర్ మరియు అతని సోదరులు ఆ కారు బొమ్మలు తో ఆడుకొనేవారు

నిద్రపోయే సమయం అయినప్పుడు, అమ్మమ్మ పిల్లల ప్రార్థనలను వినిపించేది.

చావెజ్ కుటుంబంలోని ప్రతి ఒక్కరూ తమ సొంత పొలంలో పనిచేశారు.

సీజర్ తండ్రి నేలలో విత్తనాలు నాటేవాడు.

పారతో కలుపు తీయడం.

పొలాలకు నీటిని తీసుకురావడానికి కాలువలు తవ్వారు.

నీరు లేకుండా పంట పెరగదు.

సీజర్ మరియు రిచర్డ్ గుర్రాలకు, ఆవులకు మరియు కోళ్లకు మేత వేసేవారు.
వారు గుడ్లు సేకరించేవారు.
రీటా అందరి బట్టలనూ చేతితో ఉతికేది.
జువానా కుటి మొక్కజొన్నతో టోర్టిల్లాలు (రొట్టెలు) తయారు చేసేది.
వారి కుటుంబం పేదది.
అయినప్పటికీ, జువానా నిరాశ్రయులకు ఆహారం పెట్టేది.
ఏ మానవుడూ ఆకలితో ఉండకూడదని ఆమె. నమ్మకం



సీజర్ యొక్క అత్తలు, మామలు, మేనమామలు మరియు వారి పిల్లలువీరికి సమీపంలోనే నివసించేవారు
వారందరూ పండుగను జరుపుకోవడానికి చావెజ్ కుటుంబ వ్యవసాయ క్షేత్రానికి వచ్చేవారు. అందరూ కలిసి మంచి భోజనం చేసేవారు. సీజర్ మరియు అతని బంధువులు కాలువల్లో ఈత కొట్టేవారు.
వారు గుర్రాలపై స్వారీ చేసేవారు మరియు చెట్లు ఎక్కేవారు.
అందరూ సంతోషంగా ఉండే వారు

కష్ట కాలం

1930వ దశకం

1930వ దశకంలో అమెరికాలో లక్షలాది మంది నిరుద్యోగులయ్యారు.

బ్యాంకులు మూసివేయబడ్డాయి.

చాలా దుకాణాలు కూడా.

చాలా కుటుంబాలకు ఆహారం కొనడానికి కూడా డబ్బులు లేవు.

వారు అందరూ ఇళ్ళు,పొలాలు అమ్మేసికున్నారు

ఇది మహా మాంద్యం కాలం.



కానీ చావెజ్ కుటుంబం వద్ద ఇంకా పుష్కలంగా పాలు, గుడ్లు మరియు కూరగాయలు ఉన్నాయి.

ఎంతగా అంటే వాటిని అమ్ముకోవచ్చు, తినవచ్చు కూడా.

అప్పుడు కరువు వచ్చింది.

వర్షాలు లేకపోవడం వల్ల కాలువలు ఎండిపోయాయి.

నీరు లేకపోవడంతో, చావెజ్ కుటుంబం పంటలు పండించలేకపోయింది.

కోళ్లు తినడానికి మొక్కజొన్న గింజలు లేవు.

అందువల్ల కోళ్లు గుడ్లు పెట్టడం మానేశాయి.

ఆవులు మేయడానికి గడ్డి లేదు.

అందుకే ఆవులు పాలు ఇవ్వడం
మానివేసినాయి.



1938 లో, చావెజ్ కుటుంబం తమ భూమిని అమ్ముకోవలసి వచ్చింది .

అతను ఉద్యోగం వెతుక్కుంటూ తన కారులో కాలిఫోర్నియాకు బయలుదేరాడు .

అప్పుడు పదకొండేళ్ల వయసు .

కాలిఫోర్నియాలో పెద్ద వ్యవసాయ క్షేత్రాలు ఉండేవి .

ఆ పొలాల యజమానులకు విత్తనాలు నాటడానికి , కలుపు తీయడానికి , పంట కోయడానికి కూలీలు అవసరమయ్యారు.

పేద కూలీలు ఉపాధి వెతుక్కుంటూ ఒక పొలం నుండి మరొక పొలానికి వెళ్లేవారు .

వారిని 'వలస కార్మికులు ' అని పిలిచేవారు .

వసంతకాలంలో, చావెజ్ కుటుంబం ఈ పొలాల్లో విత్తనాలు నాటే పని చేసేవారు .

అప్పుడు పొలాల్లో చలిగా ఉంటుంది .

సీజర్ సాధారణంగా చెప్పులు లేకుండా పనిచేసేవాడు . కారణం చెప్పులు ఎక్కువ ఖరీదు

అది వేసవిలో మండుటెండకాలం.

సీజర్ పొట్టి పిడి ఉన్న పారతో కలుపు మొక్కలను పెకిలించేవాడు.

అతని వీపు ఎప్పుడూ నొప్పిగా ఉండేది.

రోజంతా వంగి పనిచేయడం కష్టం గా ఉండేది.

కొన్నిసార్లు అతనికి పొలాల నుండి పురుగుమందు అనే విషపు వాసన వచ్చేది.

పంటలకు కీటకాలు పట్టకుండా నివారించడానికి వ్యవసాయ యజమానులు పురుగుమందులను పిచికారీ చేస్తారు.

కానీ కొన్ని పురుగుమందుల వల్ల వ్యవసాయ కార్మికులు అనారోగ్యానికి గురయ్యారు.

కూలీల పిల్లలు చెట్ల నుండి నారింజ, నిమ్మకాయలు కోసుకొనే వారు.

వారు బఠానీలు, చిక్కుడు కాయలు ఏరేవారు, అలాగే పత్తిని కూడా ఏరేవారు.

కార్మికులు ఈ పండ్లు, కూరగాయలను పెట్టెల్లో నింపుతారు.

ప్రతి పెట్టె బరువును బట్టి వేతనాలు చెల్లించేవారు.

ఇంటి లో అందరు కష్టపడి పని చేసేవారు.

డబ్బు సంపాదించడానికి అందరి కి ఇది ఒకటే ఏకైక మార్గం.

ఒకవేళ ఆ కుటుంబం తక్కువ వేతనానికి పనిచేయడానికి ఇష్టపడకపోతే, వారి స్థానంలో పనిచేయడానికి మరో కుటుంబం సిద్ధంగా ఉంటుంది.

ఒక పొలంలో పంట కోత అయిన తరువాత, చావెజ్ కుటుంబం మరో పొలానికి. వెళ్లేవారు వారికి డబ్బు అవసరమైంది.



చావెజ్ కుటుంబం వలస కార్మికుల శిబిరాల్లో నివసించింది .

పొలాల్లో నిర్మించిన ఈ శిబిరాలు రద్దీగా , మురికిగా ఉండేవి .

చావెజ్ కుటుంబం ఒక చిన్న గుడిసెలో సర్దుకొని జీవించే వారు

గుడిసె మురికి నేల మరియు స్నానాలగదికూడా ఉండదు .

వర్షం పడినప్పుడు అంతా తడిసిపోయేది .

చుట్టూ అంతా బురదే ఉంది

చాలా శిబిరాలలో గుడిసెలు కూడా లేవు , కేవలం టెంట్లు మాత్రమే ఉండేవి .

టెంట్లు చాలా చిన్నవిగా ఉండేవి .

సీజర్ మరియు రిచర్డ్ బయట పడుకోవలసి వచ్చేది .

రీటా కారులో నిద్రపోయేది .

జువానా బయట ఒక పెద్ద కుండలో వంట చేయాల్సి వచ్చింది .

అయినా ఆమె ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టేది .

ఆహారం అవసరమైనప్పుడు , సీజర్ తల్లిదండ్రులు దగ్గరలోని పట్టణానికి వెళ్లి కొనుగోలు చేసేవారు .

కొన్ని దుకాణాల్లో 'అమ్మకం శ్వేతజాతీయులకు మాత్రమే ' అని రాసి ఉన్న బోర్డు ఉండేది .

సీజర్ కుటుంబం వాస్తవానికి మెక్సికోకు చెందినది .

వారు ఈ దుకాణాలలో కొనుగోలు చేయలేకపోయారు.

సఅరిజోనా జ్ఞాపకాలు వెంటాడాయి .

అతను గుర్రపు స్వారీకి వెళ్లాలనుకున్నాడు .

అతను చెట్లు ఎక్కాలని కోరుకున్నాడు .

అతని బొమ్మ కారు దొంగిలించబడినప్పుడు , ఆ దొంగను పట్టుకుని చితకబాదాలని అతనికి అనిపించింది .

జువానా తన కొడుకును దెబ్బ లాడా కుండా ఆపేది

పోట్లాడాలంటే ఇద్దరు కావాలని ఆమె ఎప్పుడూ చెప్పేది .

ఆమె ఇంకా ఇలా అంటుంది , 'మీ సమస్యలను మాటలతో పరిష్కరించుకోండి .'



పెద్ద అయిన తరువాత

1942

15 ఏళ్ల వయసు ఉన్నప్పుడు, అతను కాలిఫోర్నియాలోని డెలానోలో హెలెన్ ఫాబెల్లాను కలిశాడు.

హెలెన్ తల్లిదండ్రులు కూడా పత్తి ఏరడానికి డెలానోకి వచ్చారు.

,హెలెన్ ను 1948 లో వివాహం
చేసుకున్నారు.

మరుసటి సంవత్సరం వారి మొదటి కుమారుడు ఫెర్నాండో జన్మించాడు.

త్వరలోనే మరికొంతమంది పిల్లలు పుట్టారు.

సీజర్ మరియు హెలెన్ కష్టపడి పనిచేశారు.

వారు ఇద్దరు గింజలు,స్ట్రాబెర్రిస్,ఇతర పంటలు ఏరే వారు

వారిద్దరూ గంట పనికి సుమారు ఒక డాలర్ పొందారు.

ఆ డబ్బులు పిల్లల ఆహారానికి, బట్టలకు మరియు చిన్న కుటుంబ నిర్వహణ కు సరిపోలేదు.

వలస కార్మికులకు మెరుగైన వేతనాలు చెల్లించాలని సీజర్ విశ్వసించాడు.



సీజర్ నాయకుల గురించిన పుస్తకాలు చదివాడు. నాయకులు ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి ఎలా సహాయపడతారో అతను తెలుసుకోవాలనుకున్నాడు. అప్పుడు సీజర్ డెలోరెస్ వెరాటాను కలిశాడు. డెలోరెస్ మెక్సికన్-అమెరికన్ వ్యవసాయ కార్మికులకు సహాయం చేసింది.
ఫ్రెడ్ రాస్ను కూడా కలిశాడు.
వలస కార్మికులకు అమెరికా పౌరసత్వం లభించాలని ఫ్రెడ్ కోరుకున్నాడు.
తద్వారా వారు కూడా ఓటు వేయగలరు.
వారు కార్మికుల ప్రయోజనాల దృష్ట్యా ఓటు వేయాలి.
డెలోరెస్ మరియు ఫ్రెడ్ కు కొన్ని మంచి ఆలోచనలు ఉన్నాయి.
ప్రజలందరూ ఏకమైతే తమ జీవితాలను మార్చుకోగలరని వారిద్దరూ విశ్వసించారు. పేద మెక్సికన్-అమెరికన్ కార్మికులు ఏకమైతే, వారు కూడా శక్తిమంతులు కాగలరు.

తన తల్లిలాగే, సీజర్ కూడా ఇతరులకు సహాయం చేయాలని కోరుకున్నాడు.

కాబట్టి అతను మెక్సికన్ అమెరికన్లు ఓటు నమోదు చేసుకోవడానికి సహాయం చేశాడు.

సీజర్ మరియు డెలోరస్ కార్మికుల సంఘాన్ని ప్రారంభించారు,

ఇది అమెరికా సంయుక్త రాష్ట్రాలలో వ్యవసాయ కార్మికుల మొట్టమొదటి సంఘం.

సీజర్ కాలిఫోర్నియా అంతటా పర్యటించాడు.

వ్యవసాయం జరిగే పట్టణాలకు వెళ్లి, కార్మికులతో యూనియన్ గురించి మాట్లాడాను.

మీరు సంఘం లో జాయిన్ అయితే,మీరు అందరూ ఒక బృందం గా ఉండగలరు అని చెప్పేవాడు.

వారు తమ వ్యవసాయ క్షేత్ర యజమానులను మార్పులు చేయమని కోరారు

యజమానులు వెనక్కి తగ్గితే, వారు సమ్మెకు దిగవచ్చు.

దీని అర్థం ఏమిటంటే, యజమాని మార్పులను అమలు చేసే వరకు యూనియన్ సభ్యులు పనిని నిలిపివేయవచ్చు.





చాలా మంది కార్మికులు సీజర్ మాట
విన్నారు .

అతను సమర్థుడైన నాయకుడు .

బహుశా సీజర్ చెప్పింది సరైనదేనేమో అని
వారు అనుకుంటున్నారు .

కార్మికులు గుడిసెలు , డేరాలలో నివసించి
విసిగిపోయారు . తాము త్రాగుటకు
పరిశుభ్రమైన నీరు కావాలి అని
కోరుకున్నారు తమకు అనారోగ్యం కలిగించే

మార్పు తీసుకురావడం కష్టమని వారికి తెలుసు .

విషయం సీజర్కు కూడా తెలుసు .

అయినా అతను ప్రయత్నించాలని అనుకున్నాడు .

ఇదంతా హింస లేకుండా , శాంతియుతంగా చేయాలని
కోరుకున్నాడు .

సీజర్ పిడికిళ్లతో పోరాడటాన్ని నమ్మలేదు .

సీజర్ విఫలమవుతాడని చాలామంది నమ్మారు .

ఎందుకంటే చాలా మంది వ్యవసాయ క్షేత్ర యజమానులు ధనిక కుటుంబాలు లేదా పెద్ద కంపెనీలుగా ఉండేవారు .

ఇక్కడ సీజర్ పేదవాడుగా ఉండేవాడు .

అతని చర్మం రంగు తెల్లగా లేదు , నల్లగా ఉంది .

అతను వేలాది మంది కూలీలలో ఒకడైన ఒక సాధారణ వ్యవసాయ కూలీ



ఆచరణ

1965

సీజర్ శక్తివంతమైన కార్మిక సంఘ నాయకుడిగా ఎదిగాడు .

సమ్మె చేయాల్సిన సమయం ఆసన్నమైందని యూనియన్ నిర్ణయించుకుంది .

కాలిఫోర్నియాలోని కార్మికులు ద్రాక్షను కోయకూడదని నిర్ణయించబడింది .

ద్రాక్షపండ్లు తీగలకే వేలాడుతూ కుళ్లిపోయాయి .

వ్యవసాయ క్షేత్ర యజమానులు నష్టపోయారు

సీజర్ కొనుగోలుదారులకు ద్రాక్షపండ్లు
కొనవద్దని చెప్పాడు .

చాలా కుటుంబాలు దీనికి అంగీకరించాయి .

వారు ద్రాక్షపండ్లు కొనలేదు .

కొన్ని దుకాణాలు ద్రాక్షపండ్ల
అమ్మకాన్ని పూర్తిగా నిలిపివేశాయి .

చాలా మంది ట్రక్కు డ్రైవర్లు ద్రాక్షను
రవాణా చేయడానికి నిరాకరించారు .

వ్యవసాయ యజమానులు మరింత నష్టపోయారు.



దీంతో కార్మికులు ఆందోళన చెందడం మొదలుపెట్టారు .

అతనికి డబ్బు అందడం లేదు .

వారు తమ కుటుంబాలకు పోషించాలి ?

వారు ఇతర పంటలు కోసే పని వెతుక్కోవాల్సి
వచ్చింది .

ఓపికగా ఉండమని సీజర్ వారికి చెప్పాడు .

కార్మికులకు కూడా హక్కులు ఉన్నాయని అన్నారు .



ఒక సంవత్సరం గడిచిపోయింది.

సమ్మె గురించి ఇతరులకు చెప్పాల్సిన సమయం వచ్చింది.

1966 లో సీజర్ కాలిఫోర్నియా రాజధాని అయిన శాక్రమెంటోకు ఒక యాత్రకు నాయకత్వం వహించాడు.

డెలానో నుండి శాక్రమెంటో వరకు 300 మైళ్ల ప్రయాణాన్ని పూర్తి చేయడానికి 25 రోజులు పట్టింది.

కానీ ఈ విషయం నలుదిక్కులా వ్యాపించింది.

రాష్ట్రాల నుండి కూడా కార్మికులు సీజర్తో పాటు ఊరేగింపులో చేరడానికి వచ్చారు.

నటీనటులు, నాయకులు, విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు కూడా కార్మికులతో కలిసి నడిచారు.

మార్గమధ్యంలో, చాలా మంది కార్మికులు వారికి ఆహారం, నీరు ఏర్పాటు చేశారు.

సీజర్ కాళ్లు అలసిపోయాయి.

అతనికి కూడా అధిక జ్వరం వచ్చింది.

కానీ సీజర్ ముందుకు సాగాడు.





ప్రజలు ఊరేగింపు గురించి
వార్తాపత్రికలలో చదువుతారు. వార్తలను టెలివిజన్లో. చూస్తున్నారు వలస కార్మికులకు సహాయం చేయాలని కొంతమంది భావించారు.
మరికొందరు దీనితో విభేదించారు. ద్రాక్ష సమ్మె సాగుతుంది.
ఇతర రాష్ట్రాల్లోని అమెరికన్లు కూడా ద్రాక్షపండ్లు కొనడం మానేశారు. సీజర్ మరియు యూనియన్ ప్రభావం చూపుతున్నట్లు అనిపించింది.

చివరకు, ఐదు సంవత్సరాల తర్వాత, ద్రాక్షతోట యజమానులు లొంగిపోయారు. 1970 లో సమ్మె ముగిసింది.
కార్మికులకు మెరుగైన వేతనాలు లభించడం ప్రారంభమైంది.
వైద్య చికిత్స కోసం డబ్బుఅందుకొన్నారు. సీజర్ చాలా అలసిపోయాడు, కానీ చాలా సంతోషంగా కూడా ఉన్నాడు.
కార్మికులు తిరిగి పనిలోకి వచ్చారు.

సమ్మె తర్వాత

1970

సీజర్ మరియు హెలెన్ నిరాడంబరమైన జీవితాన్ని గడిపారు.

వారికీ ఎనిమిది మంది పిల్లలు ఉన్నారు.

వారి వసతి, భోజనం కోసం సంఘం డబ్బు సమకూర్చింది. కాబట్టి సీజర్ తన కుటుంబాన్ని పోషించగలిగాడు.

సీజర్ ప్రతిరోజూ యూనియన్ కోసం పనిచేశాడు.

అతను సమావేశాలకు వెళ్లేవాడు.

కొత్త ఊరేగింపులకు నాయకత్వం వహించడం.

ఆయన వివిధ అంశాలపై ప్రసంగాలు ఇచ్చేవారు.

వ్యవసాయ కార్మికులందరినీ న్యాయంగా చూడాలని అతను కోరుకున్నాడు.

అతను తరచుగా వారాల తరబడి ఇంటికి దూరంగా ఉండేవాడు.

ఎల్లప్పుడూ అలసిపోయి ఉండే వాడు





1993 లో ఒక రాత్రి సీజర్ మరణించాడు.

అతని దయగల హృదయం చనిపోయింది.

అతని వయసు కేవలం 66 సంవత్సరాలు.

గౌరవసూచకంగా కాలిఫోర్నియా జెండాలను సగం వరకు దించారు.

సీజర్ సోదరుడైన రిచర్డ్ అతని కోసం దేవదారు చెక్కతో ఒక శవపేటికను తయారు చేశాడు.

సడెలానోలో ఖననం చేశారు.

అతని అంత్యక్రియలకుసుమారుగా 40,000 మంది హాజరయ్యారు. వీరిలో చాలా మంది వలస కూలీలే

సీజర్ తన జీవితాంతం ప్రజలకు సహాయం చేశాడు.

అతను మాటలతో సహాయం చేశాడు,
పిడికిళ్లతో కాదు.



మొదటి ద్రాక్ష సమ్మె ఇరవయ్యవ
వార్షికోత్సవం సందర్భంగా సీజర్ చావెజ్ ప్రసంగిస్తున్నారు.
సీజర్ చావెజ్ తన సేవలకు గాను అనేక గౌరవాలను అందుకున్నారు. 1990 లో, మెక్సికో దేశం తన అత్యున్నత పురస్కారమైన 'అజ్టెక్ ఈగిల్'ను ఆయనకు ప్రదానం చేసింది. 1994 లో, సీజర్ మరణించిన ఒక సంవత్సరం తర్వాత, చావెజ్ కుటుంబం వాషింగ్టన్, డి.సి.ని సందర్శించి. అ వహౌస్లో, సీజర్ జ్ఞాపకార్థం ప్రదానం చేసిన 'ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్'ను వారు స్వీకరించారు.

అహింసా మార్గాల ద్వారా మార్పును తీసుకురావాలని విశ్వసించిన ఇతర నాయకుల నుండి సీజర్ స్ఫూర్తి పొందాడు. మకరంచంద్ గాంధీ మరియు మార్టిన్ లూథర్ కింగ్ (జూనియర్)అటువంటి ఇద్దరు నాయకులు. ప్రపంచం ఉన్నంత కాలం...

ప్రజలందరికీ ప్రాథమిక మానవ హక్కులు లభించే వరకు కార్లు, టెలివిజన్లు మరియు ఇతర విలాస వస్తువులను ఉపయోగించడం సరికాదు అనేది ఆయన ఆలోచన.

సీజర్ చావెజ్ మరియు డెలోరెస్ వెర్టా 1962 ల ఫార్మ్ వర్కర్స్ అసోసియేషన్ను స్థాపించారు. ఈ సంస్థ తరువాత యునైటెడ్ ఫార్మ్ వర్కర్స్ అసోసియేషన్ ఆఫ్ అమెరికా (UFW)గా మారింది. సీజర్ తర్వాత, అతని సహోద్యోగులు మరియు వారి పిల్లలు చాలామంది UFWలో పనిచేయడం కొనసాగించారు. వలస కార్మికులకు అనుకూలంగా మార్పులు మరియు చట్టాలను తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు, UFW సభ్యులు ఇప్పటికీ ప్రతి సంవత్సరం కాలిఫోర్నియా రాజధాని అయిన శాక్రమెంటోకు పాదయాత్ర చేస్తారు. ఆ పాదయాత్రలో వారి నినాదం "వివా లా కాసా!“((ఈ ఉద్యమం చిర కాలం ఉండాలి)

కాలిఫోర్నియ ప్రభుత్వం ప్రతి సంవత్సరం మార్చి
31 చావెజ్ను గౌరవిస్తారు. ఒక లాటినో నాయకుడి పేరు మీద ప్రకటించ బడిన మొట్టమొదటి సెలవుదినం ఇది. ఆరోజు పిల్లలు చావెజ్ గురించి చదువుతారు మరియు అతని జీవితాన్ని స్మరించుకుంటారు. అనేక పాఠశాలలు, వీధులు మరియు పార్కులకు అతని పేరు పెట్టారు.

వలస కార్మికులు యునైటెడ్ స్టేట్స్లో నివసిస్తున్నారు. కష్టమైన మరియు ప్రమాదకరమైన పనికి వారికి తక్కువ వేతనాలు చెల్లిస్తారు. ఇతర కార్మికులతో పోలిస్తే వలస కార్మికులు వ్యాధులకు ఎక్కువగా గురవుతారు. వారి పిల్లలు పేదరికంలో పెరుగుతారు. వారిలో చాలా మందికి క్యాన్సర్ వస్తుంది. వ్యవసాయంలో ఉపయోగించే పురుగుమందులు మరియు విష రసాయనాల వల్లే ఇది జరుగుతుందని వైద్యులు మరియు ప్రజారోగ్య కార్యకర్తలు భావిస్తున్నారు.

సీజర్ చావెజ్ తన జీవితమంతా ఇతరులకు సహాయం చేయడానికే అంకితం చేశారు. ఆ పని కొనసాగాలి. 1968 లో ఆయన ఇలా అన్నారు, " మన జీవితాలే మనకున్న సర్వస్వం, అవే మనం ఎలాంటి వ్యక్తులమో నిర్ణయిస్తాయి."

ముఖ్యమైన తేదీలు

1927 – మార్చి 31న అరిజోనాలోని యూమా సమీపంలో సీజర్ చావెజ్ జన్మించారు.
1937-44 – కాలిఫోర్నియాలోని వివిధ ప్రదేశాలలో తన కుటుంబంతో కలిసి వలస వ్యవసాయ కూలీలుగా పనిచేశాడు. 1942 - ఎనిమిదో తరగతి పూర్తి చేశారు.
1944 - యుఎస్ నేవీలో చేరారు.
1948 – హెలెన్ ఫాబెల్లాను వివాహం చేసుకున్నారు.
1962 – జాతీయ వ్యవసాయ కార్మికుల సంఘం ప్రారంభించారు.
1965 – ద్రాక్ష పండ్లను కోసే కార్మికుల సమ్మె ప్రారంభమైంది.
1966 – శాక్రమెంటోకు పాదయాత్ర నిరసన యాత్రకు నాయకత్వం వహించారు.
1970 - ద్రాక్షతోటల యజమానులు యూనియన్ డిమాండ్లకు తలొగ్గారు. లకార్మికుల సమ్మెను విరమించుకోవడానికి సీజర్ను జైలులో పెట్టారు.
1972 – NFWA పేరును యునైటెడ్ ఫార్మ్ వర్కర్స్ ఆఫ్ అమెరికాగా మార్చారు.
1975 – కాలిఫోర్నియా వ్యవసాయ కార్మిక సంబంధాల చట్టాన్ని ఆమోదించింది. వ్యవసాయ కార్మికుల హక్కులను ప్రస్తావించిన మొట్టమొదటి చట్టం ఇదే.
1988 – సీజర్ పురుగుమందుల వాడకాన్ని నిరసించారు.
1990 - మెక్సికో దేశం యొక్క అత్యున్నత గౌరవం, అజ్టెక్ ఈగిల్ అంటే 'అగ్యులా అజ్టెకా' లభించింది. 1991-యునైటెడ్ స్టేట్స్ లో ఉన్న అన్ని కాలేజీలు యందు ప్రసంగించారు
1993 – ఏప్రిల్ 21న అరిజోనాలో మరణించారు.
1994 - మరణానంతరం ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్ ప్రదానం చేయబడింది. అతని కుటుంబం సీజర్ ఇ. చ స్థాపించింది.